**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది: 15 జూలై, 2019.**

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి పంపిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

ఆర్యా!

**విషయం : రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రీచ్‌లను వెంటనే తెరిపించాలని కోరుతూ....**

నూతన విధానం ప్రకటించేవరకు ఇసుక త్రవ్వకాలను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన నిర్మాణ రంగం కుదేలవుతున్నది. ఈ రంగంపై ఆధారపడిన లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ పనులకు ఇసుక ప్రధానం కావడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. సిమెంటు, స్టీలు ధరలు పెరగడం, ఇప్పుడు ఇసుక సరఫరా నిలిచిపోవడంతో నిర్మాణదారులు పనులు నిలిపివేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఫలితంగా గత 45 రోజులుగా భవన నిర్మాణ కార్మికులకు ఆదాయం లేక కుటుంబ పోషణ భారంగా మారింది. భవన నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారు. నిర్మాణ రంగ కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన ఇసుక విధానం అమల్లోకి తేవాలని కోరుతున్నాము. సరసమైన ధరకు ఇసుక సరఫరా చేయాలని, ఇసుక రీచ్‌లను తెరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

నిర్మాణదారులు, కార్మికులు ఇబ్బంది పడకుండా ఇసుక సరఫరాకు తగు చర్యలు తీసుకోవాలని, పనులు కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు 'భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి' నుండి తగు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

విప్లవాభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి